నేడు ప్రత్యేకాధికారి పర్యటన

జగిత్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఆదివారం జిల్లాలో పర్యటించ నున్నట్లు కలెక్టరేట్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 2 గంటలకు జగిత్యాలకు రానున్నారు. 2.30 గంటలకు కలెక్టర్ సత్యప్రసాద్‌తో పాటు అధికార బృందంతో సమావేశం కానున్నారు. 3.30 గంటలకు జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి పరిశీలన జరుప నున్నారు. అనంతరం సిరిసిల్ల జిల్లా పర్యటకు వెళ్లనున్నారు. ఇందుకు అవసర మైన ఏర్పాట్లను సంబంధిత అధికార వర్గాలు చేస్తున్నాయి.

ఉచిత కంటి శస్త్ర చికిత్స

జగిత్యాల అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల రిజియన్ రేకుర్తి కంటి ఆసుపత్రి మరియు జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో ఈ నెల 24 న జగిత్యాలలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో గుర్తించిన 35 మందికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్స కోసం రేకుర్తి వెళ్ళిన వారికి వారి సహాయకులకు ఉచిత బోజన వసతి కల్పించడంతో పాటు వారిని బస్సులో ఇంటి వరకు చేర్చామని జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ల శంకర్ తెలిపారు. మునుముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

నర్సింగ్ హాస్టల్ తనిఖీ

జగిత్యాల అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని నర్సింగ్ హాస్టల్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంటశాలలతో పాటు డైనింగ్ హాల్ ను పరిశీలించారు. డైనింగ్ హాల్ సరిపోక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడు తున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే త్వరలో సమస్యకు పరిష్కారం చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి బోజనం చేసిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి అన్నారు. ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ నిర్వాహణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సముదాయ సమావేశంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. అనంతరం ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి మాట్లాడుతూ గ్రంథా లయం, పాఠశాలలకు విజ్ఞాన సముపార్జన కేంద్రాలు అని అన్నారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ జరగాలని ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ బండారి సతీష్, శీలం రాజేష్, మోటూరి నరేష్, సీఆర్పీ నరెడ్ల సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత

- వాహనాలు, పరికరాల అందజేతకు కసరత్తు
- జిల్లాకు 289 యూనిట్లు మంజూరు
- 751 మంది దరఖాస్తు
- ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి

పరికరాలు	వచ్చిన దరఖాస్తులు	జిల్లాకు కేటాయించినవి
5జీ స్మార్ట్ ఫోన్స్	45	3
బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్	94	2
బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్	89	20
క్రచెస్	23	33
హియరింగ్ హెడ్స్	14	3
హియరింగ్ హెడ్స్ (బీటీఈ)	4	0
హైబ్రిడ్ వీల్ చైర్	17	7
ల్యాప్‌ట్యాప్	21	10
ల్యాప్ ట్యాప్ డిగ్రీ స్టూడెంట్స్	11	22
మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్	41	26
రెట్రో ఫిటెడ్ స్కూటీ	293	66
ట్యాబ్స్	5	16
ట్రైసైకిల్స్	62	8
వీల్ చైర్స్	32	8
వాకింగ్ స్టిక్స్	0	33
స్మార్ట్ కేన్స్	0	16
యంసీఆర్ చెప్పల్స్	0	16
మొత్తం	751	289



సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు

జగిత్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆసరాగా నిలవడానికి మరో మారు వాహనాలు, పరికరాలు పంపిణీకి సిద్ధమవు తోంది. ఇప్పటికే నెలకు రూ.4,016 పింఛన్, బస్సు సౌకర్యం, రైలు సౌకర్యం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం మరింత బాసటగా నిలువడానికి ప్రయత్నం చేస్తోంది. దివ్యాంగులకు స్కూటీలు, బ్యాటరీతో నడిచే వాహనాలు, ల్యాప్‌టాప్స్, ఇతర పరికరాలు అందజేయనున్నారు. ఇందుకు అను గుణంగా ఇప్పటికే జిల్లా వారీగా టార్గెట్లు సూచిం చారు. జిల్లాకు 288 యూనిట్లు మంజూరు అయ్యా యి. ఈ మేరకు జూన్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించగా మొత్తం 751 దరఖాస్తులు వచ్చాయి. అదనపు కలెక్టర్ కన్వీనర్‌గా, జిల్లా సంక్షేమాధికారితో పాటు, వైద్యారోగ్యశాఖ, రవాణాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు దరఖాస్తుదారుల సర్టిఫికెట్ల పరిశీల న పూర్తి చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్హులను ఎంపిక చేసి పంపిణీ చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

●ఎంపిక ఇలా...

వచ్చిన దరఖాస్తుల్లో 40 శాతం అంగవైకల్యం, కళాశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యే డిగ్రీ, పీజీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇందులో 33 శాతం మహిళలకు కేటాయిస్తారు. వీటితో పాటు పదో తరగతి మెమో ఆధారంగా 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారిని మాత్రమే అర్హులుగా గుర్తిస్తారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రాతిపదికన యూనిట్లు అందజేస్తారు. ఇందుకోసం బోనఫైడ్, నివాసం, కుల ధ్రువీకరణ పత్రాలు మిగతా 8వ పేజీలో

పారదర్శకంగా ఎంపిక

బోనగిరి నరేశ్, జిల్లా సంక్షేమ అధికారి



ప్రతీ పరికరం ప్రభుత్వం నిర్దేశిం చిన నిబంధనల మేరకే అర్హులైన లబ్ధిదారులకు అందజే స్తాం. కమిటీ పూర్తి స్థాయిలో సర్టిఫికెట్లు పరిశీలిం చిన తర్వాతే నిజమైన లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తాం. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు. కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత జాబితా ప్రకటించి యూనిట్లు పంపిణీ చేస్తాం.

లారీకి విద్యుత్ తీగలు తగిలి ఒకరి మృతి 6
ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ 8

అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



రేషన్‌కార్డులు అందజేస్తున్న మంత్రి అడ్లూరి, కలెక్టర్

పెగడపల్లి, జులై 26 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం పెగడపల్లి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండలానికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కార్డుదారుకు సన్న బియ్యం అందించడంతో పాటు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో రఘువరన్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సునీత, తహసీల్దార్ బి.రవీందర్, ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం సమత, రెవెన్యూ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల నాయకులు , వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఉప రాష్ట్రపతిగా బీసీని నియమించాలి'

గొల్లపల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దేశంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఉప రాష్ట్రపతిగా నియమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ పీఎం నరేంద్ర మోదీని కోరారు. శనివారం ఆయన గొల్లపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి ధనఖడ్ రాజీనామా చేసిన నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి అ అవకాశం ఇవ్వాలన్నారు.

బీసీల అభివృద్ధి, వారి సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని కేంద్ర ప్రభుత్వం చాటుకోవాలని ఆయన కోరారు. బీజేపీ ప్రభుత్వం బీసీల గూర్చి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ మధ్య కాలంలో కొన్ని రాష్ట్రాలకు గవర్నర్ల నియామకంలో అగ్ర వర్ణాలకే అధిక ప్రాధాన్యతానిస్తుందని ఆయన ఆరోపించారు. ఉప రాష్ట్రపతి పదవిని బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇచ్చి రాజకీయంగా దేశంలో బీసీల ప్రాతి నిధ్యాన్ని ప్రతిబింబించాలని కోరారు.

భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎస్పీ అశోక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల క్రైం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): భరోసా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం భరసా సెంటర్ పనితీరు, బాధిత మహిళలకు అందుతున్న సేవలపై ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు న్యాయ, వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులను అక్కున చేర్చుకుని వారిలో మనోధైర్యాన్ని నింపాలన్నారు. సమావేశంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సెంటర్ కో-ఆర్డినేటర్ అనూష, లీగల్ అడ్వయిజర్ మౌనిక తదితరులు ఉన్నారు.

'వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

జగిత్యాల క్రైం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ కోరారు. ఎస్పీ కార్యాలయం నుంచి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ఇళ్లలోకి వర్షం నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న కల్వర్టులు, బ్రిడ్జిలపై నుంచి వర్షం నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటవద్దన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు

-జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్‌బాబు

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మత్స్యకారులు, ప్రజలు ఎవరూ నది, చెరువుల్లో చేపల వేటకు వెళ్లవద్దని జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్‌బాబు తెలిపారు. గోదావరి నది, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ లైసెన్స్‌దారులు ప్రధానంగా జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్నందున గోదావరి నది, చెరువులు, కుంటలు, వాగులలో భారీగా వరదనీరు చేరుతున్నందున, ప్రాణనష్టం సంబంధించే అవకాశం ఉన్నందున ఎవరూ కూడ చేపల వేట చేయరాదని సూచించారు. కావున మత్స్యకారులు, లైసెన్స్‌దారులు, ఎవరూ కూడా చేపల వేట చేయరాదని, చెరువులు , కుంటలు, మత్తడి దగ్గర ఇనుప జాలీలు, సిమెంట్ దిమ్మెలు, కర్రలు ఎవరూ అడ్డుగా పెట్టకూడదన్నారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'



మాట్లాడుతున్న సీనియర్ జడ్జి నాగేశ్వర్‌రావు

ఇబ్రహీంపట్నం, జూలై26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగివుండాలని మెట్‌పల్లి సీనియర్ జడ్జి నాగేశ్వర్ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాదికార సంస్థ సౌజన్యంతో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువత గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జీవితంలో పైకి రావాలని సూచించారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ మోసాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, పోలీస్ అధికారి అనిల్ కుమార్, పిపి ఆనంద్‌గౌడ్, న్యాయవా దులు దయాకర్ వర్మ, రాందాస్, మన్నే గంగాధర్, మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, వడ్డెపల్లి శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, రాజేందర్ రావ్, వొజ్జెల శ్రీనివాస్, రాంపెల్లి జగన్, శేఖర్, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్, సుధాకర్, శంకర్, అజయ్‌రెడ్డి, రాజేందర్, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా

జగిత్యాల అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మున్సిపాలిటీ లోని టౌన్ హాల్ సమీపంలో పట్టణానికి చెందిన యవజన కాంగ్రెస్ నాయకుడు కొండ్ర రాజేశ్ వేసుకున్న టేలాను మున్సిపల్ సిబ్బంది కూల్చారని కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకుడు కొండ్ర రాజేశ్ కేవలం జీవన్‌రెడ్డి అనుచరుడు అయినందునే ఆయన టేలాను కూల్చివేశారని ఆరోపించారు. ధర్నాలో బాధితుడు కొండ్ర రాజేశ్‌తో పాటు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బీరం రాజేశ్, గుండా మధు, కండ్లపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ పాలనాధికారి రాత పరీక్ష

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): భూపరిపాలన కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రామ పాలనాధికారి రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ధర్మపురి రోడ్‌లోని స్థానిక ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పీజీ బ్లాక్, రూసా బిల్డింగ్‌లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. హాల్ టికెట్లను సీసీఎల్ఏ తెలంగాణ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి సంబంధించి ఏమైనా సందేహాలుంటే హెల్ప్‌డెస్క్ నెంబర్ 9949317615కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలన్నారు.

'యూరియా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి'

పెగడపల్లి, జులై 26 (ఆంధ్రజ్యోతి) : యూరియా విక్రయాల్లో నిబంధనలు పాటించాలని, రైతులకు అవసరమైన మేరకే విక్రయించాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పెగడపల్లి మండలంలోని పెగడపల్లి సహకార సంఘం ఎరువుల గోదామును జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరవుల నిల్వలు, ఎరువుల సరఫరా, ప్రతి రైతుకు ఎన్ని యూరియా విక్రయిస్తున్నారు తదితర వివరాలు పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, తహసీల్దార్ రవీందర్, తదితరులు ఉన్నారు.



ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

పెగడపల్లి, జులై 26 (ఆంధ్రజ్యోతి) : వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ, ల్యాబ్, వార్డులను పరిశీలించారు. ఓపి రిజిష్టర్ చూసి నిత్యం ఎంత మంది రోగులు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ప్రమోద్ కుమార్, మండల వైద్యాధికారి నరేష్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో భారీ వర్షం

-జగిత్యాలలో కూలిన ఇల్లు



వర్షానికి కూలిన ఇల్లు

జగిత్యాల: జగిత్యాల జిల్లాలో శనివారం ఉదయం నుంచి పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాగులు ప్రవహిస్తుండగా చెరువులు, కుంటలలోకి వరద నీరు చేరుతోంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జగిత్యాల జిల్లా కేంద్రంలోని 20వ వార్డులో గుండేటి విజయ అనే మహిళ ఇల్లు కూలింది. మేడిపెల్లి మండలంలో అత్యధికంగా 21 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కొడిమ్యాల మండలం తిమ్మాపూర్‌లో 20.8, మల్లాపూర్ మండలంలో 20.5, పెగడపెల్లిలో 20.3, కోరుట్ల మండలం అయిలాపూర్, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో 18.3, భీమారం మండలం గోవిందారం, 17.5, మల్యాలలో 16, కోరుట్లలో 15.5, మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో 15.0, జగిత్యాలలో 14.5, రాయికల్‌లో 12.5, కథలాపూర్‌లో 12.3, రాయికల్ మండలం అల్లీపూర్‌లో 11.8, బీర్‌పూర్ మండలం కొల్వాయిలో 10.5, సారంగాపూర్‌లో 10.3, ఎండపెల్లి మండలం గుల్లకోటలో 9.5, లొల్లపెల్లిలో 8.3, ఎండపల్లిలో 6.8, ధర్మపురి మండలం జైనలో 5.8, బుగ్గారం మండలం సిరికొండలో 4.8, ధర్మపురిలో 4.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

●కథలాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజులుగా ముసురు పట్టడంతో మండలం లోని పలు గ్రామాలు జలమయంగా మారాయి. కాలనీల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పలు ప్రాంతాల్లో బురద మయంగా మారా. ముసురుతో వ్యవసాయ పనులు మరింత ఊపందుకున్నాయి.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

TO-LET
★ కరీంనగర్ పట్టణం కాశ్మీర్ గడ్డ, ఉమెన్స్ కాలేజ్ దగ్గర బిల్డింగ్‌లో 2BHK ఫ్యామిలీకి, మరియు 2 రూమ్స్ బ్యాచిలర్స్‌కు లేదా ఫ్యామిలీకి అద్దెకు ఇవ్వబడును. సంప్ర: సెల్ : 99593 01997
AJK-238603

స్థలము అమ్మబడును
★ మానకొండూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కరీంనగర్ టు వరంగల్ నార్త్ వెస్ట్ రోడ్డుకు ఆనుకొని ఉన్న 12 గుంటల స్థలం అమ్మబడును. ఫంక్షన్‌హాల్స్‌కు, గ్యారేజీలకు, షోరూంలకు, గోదాంలకు అనువైనది. సంప్ర: సెల్: 9985228626
AJK-238606

హోటల్ అమ్మబడును
★ కరీంనగర్ టౌన్‌లో, మెయిన్ సెంటర్‌లోని రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ హోటల్ (టిఫిన్స్, లంచ్ & రెస్టారెంట్) లీజ్ / సేల్‌కు కలదు. సంప్ర : సెల్ : 90595 49808
AJK- 17037

WANTED
★ హన్మకొండ స్వచ్ఛంద సంస్థలో హాస్టల్ నందు వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఉచిత వసతి+భోజనం మరియు జీతం కల్పించబడును. సం॥ప్ర॥ 8074465703, 9849038142
AJW-420

BUSINESS OFFER
నెట్వర్క్ లీడర్స్‌కు మంచి అవకాశం. నూతనంగా స్టార్ట్ ఐన మల్టిపుల్ ప్రోడక్ట్ బెసుడ్ కంపెనీ లో టీమ్‌వర్క్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. సెల్ : 9959974159.
AJM-13780

స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్
★ 24 గం॥లు, 12 గం॥లు వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్నపిల్లలను చూసుకోవడానికి & వంటపనికి, మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని త్రీఘ్ర లను పంపించగలము. సం॥ప్ర॥ 8977263124 & 9100116067
AJW-6637

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్: 9703618691, 9985410640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 9985411262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 9985411063
పెద్దపల్లి :- 95509 00238

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?
అందిస్తుంది సులువైన మార్గం పదవీ విరమణ ప్రకటనలకు 25% రాయితీ కల్పిస్తుంది
అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...!
ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము
కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238
జగిత్యాల సెల్: 99854 11262 , మెట్‌పల్లి సెల్: 70131 42966,
వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

బహుదూరపు బాటసారులు



- జీవాలతోనే జీవనం సాగిస్తున్న గొర్రెల కాపరులు
- పల్లెపల్లెన పాలమూరి ఎలమందల సంచారం
- ఆరు నెలల క్రితం ఇంటి నుంచి ప్రయాణం..
- కుటుంబానికి, ఊరికి దూరంగా జీవనం



చిగురుమామిడి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పొద్దున లేచినప్పటి నుంచి చీకటి పడే వరకు వారిది పాదయాత్రే.. పండుగలు, పబ్బాలుండవు.. చెట్లు , గుట్టలే వీరికి చుట్టలు. ఎత్తైన కొండలు ఎక్కి దిగుతారు. వాగుల్లో వంకల్లో పండుకుంటారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. జీవాలతోనే (గొర్ల మందలు) జీవనం సాగిస్తారు. ఆరు నుంచి ఎనిమిది నెలల పాటు కుటుంబం, ఊరికి దూరంగా గొర్ల మందల తోనే ఉంటారు పాలమూరు (మహబూ బ్‌నగర్)జిల్లా గొర్రెల కాప రులు. వీరు మందలతో చిగురు మామిడి మండలం మీదుగా వారి స్వగ్రామం వెళ్తుం డుగా 'ఆంధ్రజ్యోతి' వారిని పలకరిం చింది. వారి జీవన శైలిపై ఆరా తీసింది..

● తాతలు, తండ్రుల కాలం నుంచి..

మహబూబ్‌నగర్ జిల్లా నార యణపేట మండలంలెపి మరికల్, పాత పల్లి, ఎగ్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో వెయ్యి వరకు గొర్ల కాపరుల కుటుంబాలు ఉన్నాయి. వీరంతా గొర్ల



బైక్ పై సామగ్రి తీసుకెళుతున్న యువకులు

మందలతోనే సంచారం చేస్తూ జీవనం గడుపుతారు. ఇది వారి తాతలు, తండ్రుల కాలం నుంచి అనుసరిస్తున్న జీవన శైలి. వీరుండే ప్రాంతాల్లో పచ్చ గడ్డి దొరకక గొర్రెల మందలను తీసుకొని నీరు, మేత లభించే ప్రదేశాలకు వెళుతుంటారు. ఎకరం, రెండె కరాల భూములు ఉన్నా వర్షాధారంగానే వ్యవసాయం చేస్తారు. అందుకే గొర్రెల పెంపకాన్ని జీవనాధారం చేసుకుని జీవిస్తున్నారు. వీరిలో ఒక్కొక్కరికి మూడు వంద వరకు గొర్లుంటాయి. ప్రతీ రోజు పది కిలోమీటర్లకు పైగా నడుస్తూ గొర్రెలను మేపుతుంటారు. ఒక ద్విచక్ర వాహ నాన్ని తమతో ఉంచుకుంటారు. వీరికి అవసరమయ్యే సామగ్రిని ఆ బైక్‌పై తరలిస్తుంటారు.

● రోగాలతో గొర్రెలు చనిపోతే నష్టం..

గొర్రెలు ఎప్పటికప్పుడు రోగాలు బారిన పడకుండా చుసుకుంటారు. గొర్రెలకు అవసరమైన మందులు వీరి వెంట ఉంటాయి. ఏదైనా తీవ్ర ఇబ్బందులు ఎదురైతే సమీప గ్రామాల్లోని పశువుల ఆసుపత్రికి వెళుతుంటారు. చిటుకు రోగాలు వచ్చినప్పుడు మాత్రం వందల సంఖ్యలో గొర్లు చనిపోతాయి. ఇటువంటి సందర్భాల్లో వీరు పడిన శ్రమ వృథా అవుతుంది. ఒక్కో మందలో రోజుకు రెండు కంటే ఎక్కువనే గొర్రె పిల్లలు పుడుతుంటాయి.. వీరు తమ పిల్లల చదువులకు, ఇంటి ఖర్చులకు, ప్రయాణ ఖర్చులకు గొర్లను విక్రయిస్తుంటారు.

● దొంగలతో ఇబ్బందులు

సాధారణంగా గ్రామాలకు దూరంగా ఉంటూ రాత్రి వేళల్లో గొర్రెల మందలను నిలుపుతారు. దొంగల బారి నుంచి రక్షించుకోవడానికి కుక్కలను తమ వెంట ఉంచుకుంటారు. అయినా చాలాసార్లు దొంగలతో ఇబ్బందులు పడుతుంటారు. దొంగల దాడిలో కాపరులు తీవ్రంగా గాయపడడం, కొన్నిసారు మృతి చెందిన సందర్భాలున్నాయి. ఆరు నుంచి ఎనిమిది నెలలపాటు గొర్రెలతోనే ఉంటారు. వర్షం కురిస్తే గొర్ల మంద మధ్య గొంగళ్లు కప్పుకుని ఒక పక్కన పడుకుంటారు. బతుకు యాత్రల్లో ఎంతో మంది పాములు, తేళ్లు, గుండె పోటు, తదితరు సమస్యలతో చని పోయిన సందర్భాలు ఉన్నాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి

- మల్యేపు లక్ష్మయ్య



మందలను మేపినప్పుడు కొన్ని గొర్రెల వ్యవసాయ భూ ముల్లోకి వెళ తాయి. పంట నష్టం జరిగిందంటూ రైతులు జరిమానా వేస్తారు. ఇది ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వం మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గొర్రెలకు మా ప్రాంతంలోనే మేత సౌకర్యం కల్పిస్తే ఈ సంచార జీవితం ఉండదు.

గొర్ల మందనే ఆధారం..

- మధుసూదన్



ఉన్న ఊరిలో సరైనా పని లేదు. వ్యవసాయం చేసుకుందామంటే నీళ్ల లేవు. డిగ్రీ చదివినా జీవనోపాధి లేదు. మాకు గొర్ల మందనే ప్రదాన జీవనాధారమైంది. మా ప్రాంతంలో మేతలేక గొర్లతో సంచారం చేస్తూ కుటుంబలను పోషించుకుంటున్నాం.

యువకుడి అనుమానాస్పద మృతి

కరీంనగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన తొడుపునూరి సంతోష్(23) అనే యువకుడు కరీంనగర్ మారుతీనగర్‌లో అద్దెగదిలో శుక్రవారం రాత్రి ఉరికి వేలాడుతూ అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. కరీంనగర్ మూడోటౌన్ సీఐ జాన్ రెడ్డి తెలిపినవివరాల ప్రకారం.. సంతోష్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆయనకు కరీంనగర్‌కు చెందిన ఓ యువతితో మూడేళ్లకిందట వివాహం జరిగింది. తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. శుక్రవారం సాయంత్రం కూడా ఇద్దరిమధ్య గొడవ జరిగింది. అనంతరం సంతోష్ భార్య తన తల్లి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి రాత్రి సంతోష్ ఉరికి వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో అతడిని 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సంతోష్ మృతిచెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. సంతోష్‌మృతిపై అనుమానాలున్నాయని మృతుడితండ్రి లక్ష్మణ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని సీఐ తెలిపారు.

లారీకి విద్యుత్ తీగలు తగిలి ఒకరి మృతి



రమేశ్(ఫైల్)

మల్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం రాంపూర్ సమీపంలో కలప లోడ్‌తో వెళ్తున్న లారీకి శనివారం విద్యుత్‌తీగలు తగలడంతో విద్యుత్ సరఫరా జరిగి అందులో ఉన్న పొరకొండ రమేశ్(52) అనే కూలీ మృతి చెందాడు. డ్రైవర్ లారీలో నుంచి దూకేయడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలం రాంపూర్‌కుచెందిన రమేశ్ లారీలో కట్టెల లోడింగ్ చేయడానికి ఓబులాపూర్ గ్రామానికి వెళ్లాడు. లోడింగ్ పూర్తయి లారీలోనే తిరిగి వస్తుండగా రాంపూర్ గ్రామశివారులో లారీకి 11కేవీ విద్యుత్‌తీగలు తగిలాయి. ఆ సమయంలో వర్షం కురుస్తుండటంతో తడివల్ల లారీ మొత్తం విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్ మహ్మద్ అబ్దుల్ అదునాన్ ఫైజల్ కుడి వైపు డోర్ నుంచి కిందకు దూకేశాడు. లారీలో కూర్చున్న రమేశ్ ఎడమ వైపు నుంచి కిందకు దిగే ప్రయత్నంలో ఇనుపడోరు పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు.

ఎక్స్‌కవేటర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

ఓదెల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాయమ్మపల్లి మెయిన్ రోడ్డుపై శనివారం ఎక్స్‌కవేటర్ బోల్తా పడింది. లారీపై ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళుతుండగా వాహనం పైనుంచి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కపొలంలో పడింది. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

నేలకొరిగిన వంద ఏళ్ల రావి వృక్షం

● తప్పిన పెను ప్రమాదం



రోడ్డుకు అడ్డంగా పడిపోయిన రావి వృక్షం

వెల్గటూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో వంద ఏళ్లకు పైగా ఉన్న రావివృక్షం శనివారం కురిసిన వర్షానికి వేళ్లతో సహా నేల కొరిగింది. రావిచెట్టు వర్షానికి మెల్ల మెల్లగా నేలకొరగడం గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన వచ్చి చెట్టు పక్కనే ఉన్న విద్యుత్ వైర్లను తొలగించారు. దీనితో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదు. వృక్షంపడే సమ యానికి గాలి వీయడంతో ఆలయం పక్కకు పడిందని, ఇదంతా ఆంజనేయస్వామి మహిమే అని స్థానికులు చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టం జరుగకుండా ఏళ్లనాటి భారీవృక్షం పడిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కొండగట్టు, ధర్మపురిలో భక్తుల రద్దీ



కొండగట్టులో అంజన్నను దర్శించుకుంటున్న భక్తులు



ధర్మపురిలో స్వామి దర్శనం కోసం క్యూలో భక్తులు

మల్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి వారి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. శ్రావణమాసం మొదటిశనివారం కావడంతో వేలాదిగా వచ్చిన భక్తులు అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు జరిపారు. భక్తులు అంజన్నతోపాటు బేతాళుడు, శ్రీరాములవారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఈవో శ్రీకాంత్‌రావు, ఆలయ అధికారులు పర్యవేక్షించారు. కాగా అంజన్న సన్నిధిలో జరుగుతున్న శ్రావణసప్తాహ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం ఆంజనేయస్వామి, అమ్మవారు, వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంకాలం సేవా కార్యక్ర మాలు జరిపారు. ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధానార్చకులు రామకృష్ణ, జితేందర్, రఘు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురిలో..

ధర్మపురి: శ్రావణమాసం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలో మొదటి శనివారం భక్తుల రద్దీ పెరిగింది. లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయాల్లో ఉదయం ప్రత్యేకపూజలు చేశారు. భక్తులు స్వామివారలను దర్శనం చేసుకున్నారు. రావిచెట్టు ఆంజనేయస్వామి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జక్కు రవీందర్, ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ హోటళ్లలో జంతువ్యర్థాల నూనె?

● పరకాల పోలీసులకు చిక్కిన నిందితులు

హుజూరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఈ రోజుల్లో ఎక్కడ చూసినా బిర్యానీసెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఆయా బిర్యానీ సెంటర్లకు కల్తీ వనస్పతి(నూనె) సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా రెండురోజులక్రితం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో జంతువుల వ్యర్థాలతో వనస్పతి తయారుచేస్తున్న ముఠాను అక్కడి పోలీసులు పట్టుకున్నారు. వారు తయారు చేసిన వనస్పతిని హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలకు సరఫరా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ధర తక్కువ ఉండడంతో హోటళ్ల నిర్వాహకులు ఈ వనస్పతిని వాడుతున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లా ఫుడ్ఇన్‌స్పెక్టర్, పోలీసులు బిర్యానీ సెంటర్లపై తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్సై, కానిస్టేబుల్‌పై కేసు నమోదు

బోయిన్‌పల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి ఎస్‌ఐ రాజ్‌కుమార్, కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌పై హెచ్‌ఆర్సీలో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కోరెం గ్రామానికి చెందిన ఖ్యాతం అనురాధ, ఆమె భర్త తిరుపతిరెడ్డికి మరోవర్గం మధ్య భూవివాదం తలెత్తింది. రక్షణ కోసం అనురాధ గతనెల 27న పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేయాలంటే సదరుకానిస్టేబుల్ 25వేల రూపాయలు డిమాండ్ చేయగా, ముందుగా వేయిరూపాయలు ఆన్‌లైన్‌ద్వారా పంపించారు. మిగతా డబ్బులు ఇస్తేనే ఎస్‌ఐ కేసు నమోదు చేస్తా అంటున్నాడని అనురాధకు కానిస్టేబుల్ తెలిపాడు. దీంతో ఆమెభర్త తిరుపతిరెడ్డి హెచ్‌ఆర్సీని ఆశ్రయించి ఎస్‌ఐ, కానిస్టేబుల్‌తోపాటు మరో ముగ్గురిపై ఫిర్యాదు చేశాడు. తిరుపతిరెడ్డికి హెచ్‌ఆర్సీ నుంచి 1469-36-25-2025నంబర్‌తో ఫిర్యాదు రిజిష్టర్ అయినట్లు ఫోన్‌కు మెసేజ్ ద్వారా సమాచారం అందినట్లు విలేకరులకు తెలిపాడు. కాగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు కానిస్టేబుల్ బదిలీ అయినట్లు సమాచారం.

గంజాయి పట్టివేత

జగిత్యాల క్రైం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల సమీపంలో టౌన్ ఎస్సై రవి కిరణ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గంజాయిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టణంలోని ఉప్పరిపేటకు చెందిన సయ్యద్ యూసుఫ్ అనే యువకుడు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. విచారణలో 150గ్రాముల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. యూసుఫ్‌పై కేసునమోదుచేసి గంజాయిని సీజ్ చేసినట్లు టౌన్ సీఐ కరుణాకర్ పేర్కొన్నారు.

● భీమారం: భీమారం గ్రామశివారులో ఇద్దరినుంచి గంజాయిని పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపారు. భీమారం గ్రామశివారులో బీహార్‌కు చెందిన బలరాం, దిల్కుష్‌లు అనుమానంగా కనిపించగా వారిని తనిఖీచేయగా 60 గ్రాముల గంజాయి పట్టుబడిందన్నారు. వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



విద్యుదాఘాతంతో మృతి చెందిన కొమురయ్య

మంథనిరూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో దండిగ కొమురయ్య(65) అనేరైతు శనివారం ఉదయం పొలం వద్ద విద్యుదాఘాతంతో మృతి చెందాడు. భారీవర్షాల కారణంగా పొలం వద్ద పరిస్థితి గమనించేందుకు కొమురయ్య వెళ్ళాడు. పొలం పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి స్టార్టర్‌కు సరఫరా అయ్యే వైర్ తెగి స్తంభం ఎర్త్ వైర్‌పై పడింది. దీనిని గమనించని కొమురయ్య ఎర్త్‌వైర్‌కు తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీప పొలాల రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు. భార్య గట్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. మంథని ఆసుపత్రి పోస్టుమార్టం గది వద్ద మాజీఎమ్మెల్యే పుట్ట మధు సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎస్సీ హాస్టల్‌లో డీడీ విచారణ

హుజూరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలురహాస్టల్‌లో మద్యంసీసాలు లభించాయనే మేరకు శనివారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిఅధికారి నాగేశ్వర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని మద్యం సీసాలపై సిబ్బందిని అడగగా, పూర్వ విద్యార్థి హాస్టల్‌లోకి మద్యం సీసాలు తీసుకొని రావడంతో వెంటనే తాము పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు. బయట వ్యక్తులు హాస్టల్‌లోకి రాకుండా చూసుకోవాలని వార్డెన్‌ను హెచ్చరించారు. అనంతరం ఎస్సై యూనస్ అహ్మద్‌అలీ విచారణ చేపట్టారు.

గోదావరి నదిలో మొసలి: భయాందోళనలో ప్రజలు



నదిలో రాళ్లపై మొసలి

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి వద్ద గోదావరినదిలో మొసలి సంచరిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో శనివారం వైరల్ అయ్యాయి. దీంతో నదినీటిలో స్నానాలు ఆచరించే భక్తులు భయాందోళన చెందుతున్నారు. గోదావరి నదిలో స్నానానికి వచ్చిన ఒక భక్తుడు నది నీటిలో నుండి బండరాయి పైకి పాకుతున్న మొసలిని తన సెల్ ఫోన్‌లో బంధించి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశాడు. కొన్నిరోజుల నుంచి గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాలకు నదీ నీటి ప్రవాహం పెరిగి వరదల్లో మొసలి కొట్టుకువచ్చి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

కొండలరాయుడి కోటపై ధ్వజారోహణం



ప్రణవ ధ్వజం వద్ద ఆలయ ఈవో, అర్చకులు

మల్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వెనకాల వాయువ్య భాగం లోగల ఎంతో చారిత్రాత్మకమైన కొండల రాయుడి కోటపై దేవస్థానం అధికారులు శనివారం ధ్వజారోహణం చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా దేవస్థానం తరపున శ్రావణ మాసం మొదటి శనివారం విజయానికి ప్రతీక అయిన ప్రణవధ్వజం ఏర్పాటు చేశారు. ఇకపై ప్రతినెలా నూతన ప్రణవధ్వజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో శ్రీకాంత్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయస్థానాచార్యులు కపీందర్, ప్రధానర్చకులు జితేందర్, ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అశోక్, అర్చకులు లక్ష్మన్, అభిలాశ్ ఉన్నారు.

మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు

● ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డిపోల్లో 47బస్సుల అప్పగింత



భగత్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థిక పరిపుష్టత కల్పించే విధంగా అడుగులు వేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా ద్వారా ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలుచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా ఉన్న 11డిపోలు కరీంనగర్-1, కరీంనగర్-2, గోదావరిఖని, హుస్నాబాద్, హుజూరాబాద్, జగిత్యాల, కోరుట్ల, మంథని, మెట్‌పల్లి, సిరిసిల్ల వేములవాడ డిపోలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న డిపోల ద్వారా మహిళా సంఘాలకు ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించగా, ప్రస్తుతం మహిళా సంఘాలకు బస్సులను కేటాయించి మహిళలను ఆర్థిక రంగంలో నిలదొక్కుకునేలా బస్సులను కొనుగోలు చేసి వారికి మంచి రూట్లలో బస్సులను నడిపించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే మహిళా సంఘాలు సంఘాలు కొనుగోలు చేసిన బస్సులను రాష్ట్ర మంత్రులు పంపిణీ చేస్తున్నారు. బస్సులను కొనుగోలు చేసి ఇస్తున్నది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డిపోల్లో 47బస్సులను మహిళాసంఘాలకు అప్పగించింది. ఇందులో 10ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉండగా, 37పల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. కరీంనగర్ రీజియన్‌లో సెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నది. తెలంగాణ ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా కరీంనగర్ ఆర్టీసీ రీజియన్‌లో పలు డిపోల ద్వారా బస్సులను కొనుగోలు చేసి మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను కేటాయిస్తుండడంతో మహిళా సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● కరీంనగర్ రీజియన్‌లో సెర్ప్ బస్సుల వివరాలు

డిపో	ఎక్స్‌ప్రెస్‌లు	పల్లెవెలుగు	మొత్తం
గోదావరిఖని	3	3	6
హుస్నాబాద్	1	5	6
హుజూరాబాద్	1	5	6
జగిత్యాల	2	5	7
కరీంనగర్-1	0	3	3
కోరుట్ల	1	2	3
మంథని	1	3	4
మెట్‌పల్లి	0	5	5
సిరిసిల్ల	1	2	3
వేములవాడ	0	4	4
మొత్తం	10	37	47

వాహనం ఇక్కడ.. చలాన్ అక్కడ..

● అవాక్కైన వాహనదారుడు..

గంభీరావుపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేటలో వాహనం ఉంటే కరీంనగర్‌లో ట్రిపుల్‌రైడింగ్ పేరిట మొబైల్‌కు జరిమానాచలాన్ మెసేజ్ రావడంతో వాహనదారుడు అవాక్కయ్యాడు. గంభీరావుపేట కేజీటూపీజీ పాఠశాలలో శివకుమార్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల23న రోజు మాదిరిగానే పాఠశాలకు శివకుమార్ హాజరయ్యాడు. కానీ అదే రోజు మధ్యాహ్నం కరీంనగర్‌లో శివకుమార్ ట్రిపుల్‌రైడ్ చేశాడని, రూ.1235 జరిమానా విధి స్తూ ఆయన మొబైల్ ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. శివకుమార్ తన వాహనంతోపాటు గంభీరావుపేటలో ఉండగా, ట్రిపుల్‌రైడ్ కరీంనగర్‌లో చేసినట్టు మెసేజ్ రావడంతో అవాక్కయ్యాడు. ఈ విషయమై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని, తన వాహనం కాదని, ఆవాహనం నడుపుతున్న వారు ఎవరోతెలియదని ఫిర్యాదులో వివరించినా ఎవరూ పట్టించుకోవడం లేదని శివకుమార్ వాపోయాడు. స్టేట్ ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్‌రూం హెల్ప్‌లైన్‌కు ఫోన్‌చేస్తే స్పందనలేదని వెల్లడించాడు. ఇప్పటికైన సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని శివకుమార్ కోరాడు.

సందడిగా రాయికల్ జలపాతం



రాయికల్ జలపాతం వద్ద సందర్శకుల సందడి

సైదాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలోని రాయికల్ జలపాతం శనివారం సందర్శకులతో సందడిగా మారింది. వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ఇతర జిల్లాల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో రావడంతో జలపాతం ప్రాంతం వాహనాలతో నిండిపోయింది. రోడ్డు బురదగా ఉన్నా.. వర్షం కురుస్తున్నా.. లెక్క చేకుండా సందర్శకులు జలపాతం సందర్శనకు వస్తున్నారు. జలపాతం వద్ద సందర్శకులు మద్యం సేవిస్తున్నారనే సమాచారం మేరకు సైదాపూర్ ఎస్సై తిరుపతి జలపాతం రోడ్డులో డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సందర్శకులు మద్యం సేవించి ప్రమాదాలకు గురి కావద్దన్నారు.

పైడి జయరాజ్ స్మారక పురస్కారానికి.. పొన్నం రవిచంద్ర ఎంపిక



పొన్నం రవిచంద్ర

కరీంనగర్ కల్చరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే తెలంగాణ సన్మాన్-2025 పురస్కారాల్లో భాగంగా పైడి జయరాజ్ స్మారక పురస్కారానికి కరీంనగర్‌కు చెందిన ఫిలిం క్రిటిక్ పొన్నం రవిచంద్ర ఎంపికైనట్లు ఛైర్మన్ నారగోని పురుషోత్తం ఒకప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని రవిచంద్ర స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కవులు, కళాకారులు, నగరవాసులు అభినందనలు తెలిపారు.



పెళ్లి కాని యువతులు జరుపుకునే సంబురం

- తొమ్మిది రోజుల పాటు ఆటపాటలు
- శ్రావణంలో ప్రత్యేక వేడుక
- తండాల్లో సందడి

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పచ్చని అటవీ ప్రాంతాల్లో.. సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రాణం ఇచ్చే గిరిజనులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో శ్రావణ మాసం చివరివరకు జరిగే తీజ్ సంబరాలకు సిద్ధమయ్యారు. తీజ్ ఉత్సవాలకు తండాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది. వర్షాలు మొదలవడంతోనే లంబాడీలు శీతల్, తీజ్ ఉత్సవాలను జరుపుకుంటారు. బతుకమ్మ పండగ తరహాలోనే సాగిపోయే తీజ్ ఉత్సవాలు వారి సంప్రదాయాలకు అద్దం పడుతుంది. లంబాడీలు తమ భాష, ఆచార వ్యవహారాలను సజీవంగా ఉంచుకోవడానికి తపన పడుతూనే ఉన్నారు. చాలా ప్రాంతాల్లో లంబాడి మహిళలు కట్టు బొట్టు విషయంలో పద్ధతులు మాత్రం వీడడం లేదు. ఆచార వ్యవహారాలను ఆరాధించే లంబాడీలు, బంజారాలు తీజ్ వంటి వ్యవసాయ పండుగలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

● బతుకమ్మ తరహాలోనే తీజ్ ఉత్సవం..

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగలాగే తీజ్ పండుగను జరుపుకుంటారు. తీజ్ అంటే పచ్చని పంట లేదా నారుగా అర్థం వస్తుంది. తీజ్ బంజారాల మాతృదేవత మేరామాకు ప్రతిరూపంగా విశ్వసిస్తారు. బంజారాల సంస్కృతిలో ఏడుగురు మాతృదేవతలు ఉంటారు. వారిలో మేరా పెద్దది. ఆమె పైరు పంటలను రక్షిస్తుందని వర్షాలు కురిసి వేసిన పంటలు పుష్కలంగా పండి ధాన్యం ఇంటికి వస్తుందని భావిస్తారు. పచ్చని నారును మేరమా రూపంగా మలచి పండుగగా జరుపుకుంటారు. తొలకరి చినుకులు కురిసిన తరువాత తండా ప్రజలు అదును చూసి విత్తనాలు వేస్తారు. పచ్చగా పెరుగుతున్న పంటను చూసి తండా ప్రజలు తీజ్ ఉత్సవాన్ని జరుపుతారు. పంట ఏపుగా పెరిగే నాటికి జూలై చివరి నుంచి ఆగస్టు మాసం చివరి వరకు ఈ పండుగ నిర్వహిస్తారు. బంజారాలు భూమిని పంటను దేవత రూపంగానే భావిస్తారు. తండా పెద్ద అనుమతితో ముత్తైదువలు సూత్రదారులుగా బంజారా యువతులతో పండుగ నిర్వహిస్తారు.



తీజ్ ఉత్సవాల్లో మహిళలు (ఫైల్)

● ఉప్పు, కారం లేని ఆహారం..

తీజ్ బుట్టల తయారీ నుంచి గోధుమ నారును చెరువులో వదిలివేసే వరకు యువతులు ఉప్పు, కారం లేని ఆహారాన్ని భుజిస్తూ దీక్షగా ఉంటారు. బంజారాలు రోజంతా వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం వేల తీజ్ దగ్గరకు చేరి భక్తి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. 7వ రోజున సేవాలాల్‌కు శాఖహార నైవేద్యాన్ని సమర్పిస్తే, మేరామా దేవత మాంసహార నైవేద్యాన్ని స్వీకరిస్తుంది. ప్రతి కుటుంబం కొంచం బియ్యం పిండిని దీక్షలో ఉన్న యువతులకు పంపిస్తారు. పిండి, బెల్లం కలిపి యువతులు తీజ్ దగ్గరే నైవేద్యాన్ని తయారుచేస్తారు. దీన్ని బుజ్జా లాప్సీ అంటారు. ఈ పదార్థాన్ని నెయ్యితో కలిపి మంటలో వేస్తారు. బియ్యం పిండితో రోట్టె చేసి బెల్లంతో కలిపి ముద్ద చేస్తారు. దీన్ని చుర్మో అంటారు. మేరామా సేవాలాల్ పెళ్లి కూడా 9వ రోజు ఘనంగా జరుపుతారు. గణ్ అంటే భార్య గోర్ అంటే భర్త గణ్‌గోర్ ఉత్సవంగా జరుపుతారు. సాంప్రదాయంగా అలంకరించి పెళ్లి జరిపిస్తారు. దేవతలకు నైవేద్యం సమర్పించగానే మంచెమీద ఉన్న బుట్టలను అన్నదమ్ములు తీసుకొని పరుగుతీస్తారు. వారి వెంట అక్కచెల్లెల్లు, అన్నదమ్ములు కూడా పరుగు తీస్తారు. బుట్టలోని నారు ఏమీ చెయ్యవద్దని తమకు ఇవ్వమంటూ వేడుకునే కార్యక్రమం నిర్వహిస్తారు. దేవతకు ప్రతిరూపాలైన చిన్న బుట్టలను చిందరవందర చేస్తే శోకభరిత గీతాలను అలపిస్తారు. ఇలా అనేక విధాలుగా ఉత్సవాన్ని కొనసాగిస్తారు. తొమ్మిదో రోజున గోదుమ నారును చెరువులో వదులుతారు. చిన్నపీట మీద అన్నదమ్ములు అక్కచెళ్లల్ల కాళ్లు కగిడి తమ ప్రేమానురాగాలను ప్రకటిస్తారు. అన్నదమ్ములు, అక్కాచెళ్లెళ్లకు అనుబంధంగా పాటలు పాడుకుంటారు. తీజ్ ఉత్సవంలో పాల్గొనే అమ్మాయిలకు మంచి భర్తలు వస్తారని, మంచి కాపురం ఉంటుందని కూడా భావిస్తారు.

● నాలుగు దశల్లో పండగలు...

తొమ్మిది రోజులు నాలుగు దశలుగా పండుగను నిర్వహిస్తారు. మొదటిది బుట్టలలో గోదుమలను చల్లుతారు. దీన్ని తీజ్ బోరా యేరో అంటారు. రెండవది కడావో దేవతకు నైవేద్యం సమర్పించడం. మూడవది గణ్ గోర్ అంటే మేరామా సేవాలాల్‌ల పెళ్లి. నాలుగవది గోదుమ నారను చెరువులో వదులుతారు. వేరా యేరోగా పిలుస్తారు. బంజారా యువతులు గోదుమలు కొని సారవంతమైన మట్టిని తీసుకొచ్చి బావి దగ్గర నుంచి శుభ్రమైన నీటిని తెచ్చి పాటలు పాడుకుంటూ గోదుమలను నానబెడుతారు. పెద్దలు తీజ్ బుట్టలను తయారుచేసి ఇస్తారు. గోదుమలు నానబెట్టి బాటిని బుట్టల్లో వేసి యువతులు నృత్యాలతో పాటలు పాడుతూ వెళుతారు. యువతులు గోదుమలు నానబెట్టి బుట్టలో వేసే పనిలో ఉంటే వారి అన్నదమ్ములు మంచె వేస్తారు. కింద ఉంటే నారును పశువులు తింటాయని ఎత్తుగా ఈ మంచె తయారుచేస్తారు. పెద్ద బుట్టను ఒక దాన్ని ఏర్పాటు చేసి మిగిలినవి చిన్న బుట్టలను ఉంచుతారు. నారు ఏపుగా పెరగడానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం క్రమం తప్పకుండా నీళ్ల పోస్తారు. ఈ సమయంలో పాటలు పాడుతారు.

అత్యుత్తమ ఆవిష్కరణకు అవార్డు

- ఈనెల 29 ఢిల్లీలో అందజేయనున్న ప్రధానమంత్రి
- నేడు బయలుదేరి వెళ్లనున్న దమ్మన్నపేట విద్యార్థులు



ఢిల్లీలో అవార్డు అందుకోనున్న విద్యార్థులు

గంభీరావుపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ ఆవిష్కరణల అవార్డు తీసుకునేందుకు దమ్మన్నపేట హైస్కూల్ విద్యార్థులు ఆదివారం ఢిల్లీ వెళ్లనున్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సహకారంతో హైదరాబాద్ నుంచి విమానంలో ఢిల్లీ వెళ్లనున్నారు. విద్యార్థులు గైడ్ టీచర్ సంపత్ కుమార్‌తో కలిసి ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో ఈనెల29న నిర్వహించనున్న ప్రోగ్రాంలో ఆవిష్కరణను ప్రదర్శించి ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణల అవార్డును అందుకోనున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యూకేషన్ న్యూఢిల్లీ వారు ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్-2025 వైజ్ఞానిక ప్రదర్శనలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు మాలోత్ సుప్రియ, ఈరబోయిన శ్రీచైత్ర, ఈరబోయిన మధుప్రియ గైడ్ టీచర్ తాడూరు కరుణాకర్ మార్గదర్శనంలో తయారు చేసిన స్మార్ట్ వాష్ బేసిన్ అనే ఆవిష్కరణ ఎంపికైంది. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ వీరిని అభినందిస్తూ వీరి ప్రయాణ ఖర్చులో భాగంగా విమాన టికెట్‌ను అందజేశారు.

'శాతవాహన'ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాం

● మంత్రి పొన్నం ప్రభాకర్

గణేశ్‌నగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయాన్ని అత్యున్నతస్థాయికి తీసుకెళ్తామని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలన భవన మొదటిఅంతస్తులో పరీక్షల విభాగం కోసం నిర్మించిన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అంతర్గత నీటిసరఫరా పైప్‌లైన్ పనులకు శంకుస్థాపనతోపాటు ఆధునీకరించిన సెమినార్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజీలో 240సీట్లకు 160సీట్లు భర్తీ అయ్యాయన్నారు. విశ్వవిద్యాలయ లా కాలేజీలో, ఫార్మసీకళాశాలలో ఎం ఫార్మసీ కోర్సులో ఈ విద్యాసంవత్సరానికి సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఈసారి శాతవాహన ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామన్నారు. అనంతరం వీసీ ఆచార్య ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి మంత్రి పొన్నంప్రభాకర్ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారన్నారు. త్వరలో న్యాయకళాశాలను 18కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆర్టీఏసభ్యుడు పడాలరాహుల్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తీ రవికుమార్, అడిషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ, మున్సిపల్‌కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్ట్సకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత, ఓఎస్డీ టువీసీ హరికాంత్, పరీక్షల నియంత్రణాధికారి సురేష్‌కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి పాల్గొన్నారు.



పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

● సామాజిక న్యాయకల్పనలో కాంగ్రెస్ చాంపియన్..

కరీంనగర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజలకుసామాజిక న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ చాంపియన్ అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో మంత్రి మాట్లాడుతూ బీజేపీ బీసీలకు కనీసం శాసనసభ పక్ష నాయకుడి పదవిని కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బలహీన వర్గాలలకు చెందిన బండి సంజయ్‌ని అకారణంగా తొలగించి, అగ్రవర్ణాల వారిని నియమించిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కరుడుగట్టిన బడుగు బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేశారని మంత్రి విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముందుగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి అర్వింద్, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్యలో ఒకరికి ఇవ్వాలన్నారు. బీజేపీ బీసీలకు మంత్రి పదవి ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌ను ప్రశ్నించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే అడ్డంపడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవన్నారు. బలహీన వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు రాష్ట్రపతివద్ద ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదింపజేయాలన్నారు. బిల్లు ఆమోదింపజేసి కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబరు 30లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ తమప్రభుత్వానికి సహకరించాలన్నారు.

ధర్మపురి వద్ద పెరిగిన గోదావరి ప్రవాహం

● కడెం ప్రాజెక్టు రెండు గేట్లు తెరచి నీటి విడుదల



ధర్మపురి వద్ద ప్రవహిస్తున్న గోదావరి నది వరద

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి వద్ద గోదావరి నది నీటి ప్రవాహం శనివారం పెరిగింది. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరింది. సాయంత్రం 5 గంటల వరకు కడెం ప్రాజెక్టు లోనికి 10,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. దీంతో ప్రాజెక్టు సంబంధించిన 2, 18వ నంబర్ గేట్లు తెరచి ఉంచడం వల్ల 10,300 క్యూసెక్కుల నీరు దిగువ గోదావరి నదిలోకి విడుదల చేశారు. దీంతో గోదావరి నీటి మట్టం పెరిగింది. సత్యవతి, బ్రహ్మగుండం పైనుంచి వేగంగా నీటి ప్రవాహం కొనసాగడం వల్ల చిన్నగడ్డె అనుకుని నీటి ప్రవాహం కొనసాగుతోంది. భక్తులను లోతు ప్రదేశాలకు వెళ్లి స్నానాలు చేయకుండా ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ అప్రమత్తం చేశారు. నదీ తీరాన గల ఆరెపల్లి, దొంతాపూర్, జైనా, రాజారం, దమ్మన్నపేట, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాలకు చెందిన ప్రజలను ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్‌ఐ ఉదయ్‌కుమార్, మండల ఇన్‌చార్జి తహసీల్దార్ సుమన్ అప్రమత్తం చేశారు.

ఎస్సారెస్పీకి స్వల్పంగా పెరిగిన వరద

● ప్రాజెక్టులోకి 7,500 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి శనివారం వరద నీరు రావడం పెరిగింది. డ్యామ్‌లోకి ఉదయం 4,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా క్రమంగా పెరుగుతూ రాత్రి 9 గంటల వరకు 7,500 క్యూసెక్కులకు చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీల సామర్థ్యంకు గానూ ప్రస్తుతం 22.053 టీఎంసీల నీరు నిల్వఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 25.960 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 622 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 11.744 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 2.991 టీఎంసీల నీటిని వ్యయం చేశారు.

పోటాపోటీగా సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ పోటీలు

● పాల్గొంటున్న 800 మంది క్రీడాకారులు



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్ జూలై 26 (ఆంధ్రజ్యోతి): సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ బాలుర కబడ్డీపోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని జగిత్యాలరోడ్ వివేకానంద సీబీఎస్ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం ప్రారంభమైన ఈ పోటీలలో రెండోరోజు శనివారం అండర్-17,-19విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 800 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటుతున్నారు. రెండోరోజు పోటీలను వివేకానంద అకాడమిక్ డైరెక్టర్ లలితకుమారి క్రీడాకారులనుపరిచయం చేసుకుని ప్రారంభించారు. పోటీల నిర్వహణలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ అఫీషియల్స్‌తోపాటు కరీంనగర్ జిల్లాకబడ్డీ అసోసియేషన్ అఫీషియల్స్ పాల్గొంటున్నారు.

● నేడు పోటీల ముగింపు ఉత్సవం..

సీబీఎస్ఈ క్లస్టర్-7కబడ్డీ పోటీల ముగింపుఉత్సవాన్ని ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్‌కమిషనర్ గౌస్‌ఆలం, కరీంనగర్ జిల్లాకబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ వెలిచాల రాజేందర్‌రావులతోపాటు జిల్లా అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ సీహెచ్ అమిత్‌కుమార్, సీహెచ్ సంపత్‌రావు, బి మల్లేశ్‌గౌడ్, పోటీ అబ్జర్వర్ ఎల్ వెంకటరమణ, ఎన్ లక్ష్మీనారాయణ పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు హుజూరాబాద్ క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

హుజూరాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌కు చెందిన క్రీడాకారులు కాశిరెడ్డి గౌతమ్‌రెడ్డి, మేకల ప్రభాత్‌విష్ణువర్ధన్, వేల్పుల రమ్య జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సారయ్య, సెక్రెటరీ తిరుపతిగౌడ్, జాయింట్ సెక్రెటరీ అంజయ్య శనివారం తెలిపారు. ఈనెల 13న తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్‌కబడ్డీ పోటీల్లో గౌతమ్‌రెడ్డి, ప్రభాత్‌విష్ణువర్ధన్, రమ్య పాల్గొని ప్రతిభకనబర్చి జాతీయస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈనెల 25,26,27,28వ తేదీల్లో చండీఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటున్నట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల సీనియర్ క్రీడాకారులు, పలువురు అభినందించారు.

నవోదయలో రీజినల్ స్థాయి ఖోఖో పోటీలు

చొప్పదండి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల29నుంచి31వరకు రీజినల్‌స్థాయి ఖోఖోపోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు ఒకప్రకటనలో తెలిపారు. దక్షిణభారతదేశంలోని నవోదయవిద్యాలయాలనుంచి క్రీడాకారులు ఈ పోటీల్లోపాల్గొంటారని, మూడురోజులపాటు ఈపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

గంజాయి కేసులో యువకుడి అరెస్టు

ముస్తాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ముస్తాబాద్ మండల కేంద్రానికిచెందిన ఓయువకుడు గంజాయికేసులో శనివారం పోలీసులకు పట్టుబడ్డాడు. ఎస్సై సీహెచ్ గణేశ్ తెలిపినవివరాల ప్రకారం.. ముస్తాబాద్‌కు చెందిన మందాటి చందు(22) తనస్నేహితుడు మనోజ్ దగ్గర గంజాయిని కొని కొంతతాగాడు. మిగిలిన గంజాయిని అమ్మేందుకు ముస్తాబాద్ శివారులోకి రాగా పక్కాసమాచారం మేరకు పోలీసులు అతడిని పట్టుకున్నారు. అతనివద్దనుంచి 102గ్రాముల గంజాయి, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చందును అరెస్టుచేసి రిమాండ్‌కుపంపినట్లుఎస్సై తెలిపారు.

తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు..

- పిల్లలకు అన్ని రంగాల్లో చేయూత
- నేడు పేరెంట్స్ డే

కరీంనగర్ కల్చరల్, సిరిసిల్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలుగా భావిస్తాం. లోకంలో తల్లిదండ్రులను మించిన దేవుళ్లు లేరు. తల్లి జన్మనిస్తే, తండ్రి లోక జ్ఞానం నేర్పిస్తాడు. ప్రతీ వ్యక్తి జీవితంలో తల్లి ప్రేమ, తండ్రి ఆదర్శం, గురువు ప్రేరణ తప్పనిసరి అవసరం. కానీ మారుతున్న కాలంలో రెక్కలు వచ్చిన పక్షులుగా తల్లిదండ్రులను వదలి దూరతీరాలకు ఎగిరిపోతున్న పిల్లలు కూడా ఉన్నారు. తమ పిల్లల కోసం ప్రతీది చేసే తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, గౌరవం ఇవ్వడానికి ప్రతి యేటా జూలై నాలుగో ఆదివారం రోజు తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లలో పిల్లలకు మార్గనిర్దేశనం చేయడంలో తల్లిదండ్రుల ప్రేమ, మద్దతు కీలకం. అందుకు పిల్లలు తల్లింద్రులతో పాటు తల్లిదండ్రుల లాంటి వ్యక్తులకు కృతజ్ఞత, ఆప్యాయత వ్యక్తం చేయడానికి ఈ రోజు ఒక గుర్తు.

● నేపథ్యం....

తల్లిదండ్రులను సదా గౌరవిస్తూ ప్రేమిస్తూ వారి బాగోగులు జీవిత చరమాంకం వరకు చూసుకోవాలనే ఉద్దేశ్యంతో 1994లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ జూలై నాలుగో ఆదివారాన్ని తల్లిదండ్రులను గౌరవించే రోజుగా ప్రకటిస్తూ తీర్మానంపై సంతకం చేశారు.

● పరస్పర ప్రేమలు- నాడు-నేడు...

నాడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, క్రమశిక్షణ,



విలువలు, ప్రేమలు, బంధాలు-అనుబంధాలు, ఆప్యాయత ఉండడంతో తల్లిదండ్రులతో పిల్లలు, పిల్లలతో తల్లిదండ్రులు పరస్పరం కలసి మెలసి ఆనందంగా జీవించేవారు. ప్రస్తుతం తల్లిదండ్రులకు సంతానానికి మధ్య ఏదో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. కుటుంబాల మధ్య సుహృద్భావం కరువైంది. ఒకే చోట అందరూ కలసి సహజీవనం చేసే సౌభాగ్యమే లేకుండా పోయింది. తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోలేక అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు తరలిస్తున్నారు.

● పిల్లలు చేయాల్సింది....

ఎన్నో కష్టాలకు ఓర్చి తమ కోరికలను సైతం వదలి పిల్లల విజయాలను చూసి మురిసిపోయే తల్లిదండ్రులకు ఈ దినోత్సవం నుంచి అయినా వారితో ఆనందంగా గడపడానికి ప్రయత్నించాలి. తల్లిదండ్రులు పిల్లలపై చూపే ప్రేమ, శ్రద్ధ, ఎదుగుదలలో చూపే అలుపెరుగని ఆప్యాయతలకు ప్రత్యమ్నాయం లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలి. వారి అవసరాలను తీర్చాలి. అమ్మానాన్నల రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలి.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

జగిత్యాల అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డుకు చెందిన వేల్పుల పుష్పలత అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత శనివారం పరామర్శించారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ దేవేంద్ర నాయక్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాతారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం గ్రామంలోని వంద మందికిపైగా వైద్యులు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వీరిలో 20 మందికి శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి వారికి ఉచితంగా చేయించడం జరుగుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బొడ్డు రాజేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవ చేయాలి

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సామాజిక అంశాల అవగాహనతోనే రేపటి సమాజం మరింత భద్రమవుతుందని పట్టణ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం అన్నారు. పట్టణంలోని స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్‌లో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రారంభించిన పోలీస్ పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి తో పాటు ట్రాఫిక్ సిబ్బంది సంతోష్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ ల నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీజీఇ జేఏసీ జగిత్యాల జిల్లా చైర్మెన్ నాగేంధర్‌రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్‌లకు సంబంధించిన సమస్యలైన పెండింగ్ బిల్లుల మంజూరు చేయాలని కోరారు. వారి వెంట జిల్లా నాయకులు రవిచంద్ర, రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల నిర్వహణకు వేలం

కోరుట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సాయిబాబ దేవలయంలో దుకాణాల నిర్వహనకు బహిరంగ వేలం ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు అలయ కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి శనివారం తెలిపారు. దేవాలయ అవరణలో ఉన్న దుకాణాలు నిర్వహించడానికి బహిరంగ వేలంలో పాల్గొనే వారు సాయిబాబ దేవాలయ కోరుట్ల పేరుమీద రూ. 50,000 బ్యాంకు డీడీని తీసీ అలయంలో దరఖాస్తూ చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శనివారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. భారతదేశ ధీరత్వానికి ప్రతీక కార్గిల్ యుద్ధమని జ్యోతి హైస్కూల్ డైరెక్టర్ బియాల హరిచరణ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసం, త్యాగాన్ని స్మరిస్తూ కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి మధుసూధన్, డైరెక్టర్‌లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజితరావు పాల్గొన్నారు.

●పట్టణంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్షా సమితి బాధ్యులు ఏసీఎస్ రాజు, చిట్ల గంగాధర్, కాశీనాథం, గంగాధర్, పోచమల్లు, దేవ రాజం, ప్రభాకర్, మల్లిఖార్జున్, వెంకటరెడ్డి, బాలన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

●**కోరుట్ల:** పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో శనివారం బీజేపీ, బీజేవైఎం శ్రేణులు కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

●లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో అమరులైన సైనికులకు నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, కోటి నవదుర్గ మహిళ లయన్స్ క్లబ్ సభ్యులు కోమ్ముల జీవన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు, పోతని ప్రవీణ్ కుమార్, కేజీ కృష్ణ, చంద్రమోహన్ నరేంధర్, గంద్ర రాధిక, గుంటుక వందనలతో పాటు పలువురు పాల్గొన్నారు.

●**మెట్‌పల్లిటౌన్:** కార్గిల్ అమరవీరులకు శనివారం మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కొవ్వోత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్మల శ్రీనివాస్‌రావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి జైపాల్‌రెడ్డి, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, జడ్పీ పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్ తదితరులుపాల్గొన్నారు.

●**రాయికల్:** రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర సైనికులకు పట్టణంలోని భరత మాత చౌక్ వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్, మాజీ జడ్పీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షుడు వాసం స్వామి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కాటిపెల్లి రాంరెడ్డి, కొయ్యడి మహిపాల్, వాసం ప్రసాద్, కళ్యాణ్, వెంకట్ రెడ్డి, సుధవేణి మురళి గౌడ్, ఆడెపు రాంప్రసాద్, బొమ్మకంటి నవీన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

●**పెగడపల్లి:** పెగడపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కార్గిల్ యుద్ధం పోరాటంపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఈ. భూమేష్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ మారం గణేష్, శెట్టి మధు, పొన్నవేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల, కోరుట్లలో కార్గిల్ అమరువీరులకు నివాళి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం, జూలై26 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సీజనల్ వ్యాధులపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న వేళ ఆరోగ్య శాఖ అలాగే సంబంధిత శాఖల సిబ్బంది సహకారంతో వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దోమల వ్యాప్తి పెరిగి మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు , చికెన్ గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కలుషిత నీరు త్రాగడం వల్ల వాంతులు వీరేచనాలు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. సిబ్బంది ప్రజలకు పరిసరాల పరి శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యధికారి డాక్టర్ హరీష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, సూపర్‌వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వాహనాలకు అడ్డాగా ప్రయాణ ప్రాంగణం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బస్టాండ్‌లో నిలిపిన ప్రైవేటు వాహనాలు

కొడిమ్యాల, జూలై 26(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వాహనాలకు అడ్డాగా మారింది. నాలుగు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలతో దుర్గంధ భరితంగా తయారైంది. బస్టాండ్ ముందు పారుతున్న చిలుక వాగులో పందులు, దోమలు, కుక్కలు స్వైర విహారం చేయటంతో చెత్త చెదారం రోడ్డుపైకి చేరుతుంది. బస్టాండ్ అవుట్ గేట్ ఇరుకుగా ఉండటంతో పాటుగా బ్రిడ్జ్ కొంత బాగం కొన్నేళ్ళ క్రితం కూలిపోవటంతో బస్సులు లోపలికి రాక పోవటంతో డ్రైవర్లు బస్సులను రోడ్లపై నిలుపుతున్నారు. దీంతో బస్సులు వచ్చె వరకు ప్రయాణీకులు రోడ్లపైనే ఎండకాలం ఎండలో, వర్షాకాలంలో వర్షంలో ఉండాలిసి వస్తుంది. బస్టాండ్ అవుట్ గేట్ మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసురావాలన్న ఆలోచన నాయకులకు, అధికారులకు లేకపోవటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్ను ప్రయాణీకులు లోపలికి రాక పోవటంతో బస్టాండ్ ప్రైవేటు వాహనాలకు అడ్డగా మారింది. యాచకులకు నివాసంగా మారింది. బస్టాండ్ అవుట్ గేట్ మరమ్మత్తులు చేయించి నిరుపయోగంగా మారిన బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకరావాలని సంబందిత ఆర్టీసీ అధికారులను, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంను మండల ప్రజలు, ప్రయాణీకులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పశు సంపదను కాపాడుకోవాలని గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి పాడి రైతులకు సూచించారు. శనివారం గొల్లపల్లి మండలం దమ్మన్న పేట గ్రామంలో గొల్లపల్లి ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పశు సంపదను కాపాడుకోవాలని, తద్వారా అదనపు ఆదాయాన్ని ఆర్జించాలన్నారు. పశువుల్లో సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమీటీ పాలక వర్గం రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, అందులో భాగంగానే ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి డా. రవీంధర్ వివిధ రకాల 180 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమున్న పశువులకు మందులను పంపిణీ చేశారు. పశువుల్లో సోకే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యల గూర్చి మండల పశువైద్యాధికారి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కార్యదర్శి వరలక్ష్మీ, మార్కెట్ డైరెక్టర్లు ఓరగంటి తిరుపతి, జెరిపోతుల కోమురయ్య, రాజయ్య, శివయ్య, సురేంధర్ రెడ్డి, డీవో చెవులమద్ది సురేంధర్, సిబ్బంది సంజీవ్, అజయ్, చందు, పాడి రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత

(ఐదో పేజీ తరువాయి)

పరిశీలించి అర్హుల జాబితా తయారు చేస్తారు. కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత జాబితా ప్రకటించి పరికరాలు అందజేస్తారు.

మధ్యవర్తుల రంగప్రవేశం

ప్రభుత్వం నుంచి దివ్యాంగులకు తాము ఉచితంగా వాహనాలు, పరికరాలు ఇప్పిస్తామని పలువురు మధ్యవర్తులు దరఖాస్తుదారులతో బేరసారాలు చేస్తు న్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా స్కూటీలు, బ్యాటరీ ట్రై సైకిళ్లకు ఎక్కువ దరఖాస్తులు రావడం, వాటి విలువ కూడా ఎక్కువగానే ఉండటంతో తమకు డబ్బులు ఇస్తే యూనిట్ ఇప్పిస్తామని మభ్యపెడు తున్నట్లు సమాచారం. దీంతో అన్ని అర్హతలు ఉండి తమకు స్కూటీ, ఇతర యూనిట్లు వస్తాయని ఆశ పడుతున్న దరఖాస్తుదారులు ఆందోళన చెందు తున్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానం పెంపు

-డీఈవో రాము



రికార్డులను పరిశీలిస్తున్న విద్యాధికారి రాము

సారంగాపూర్, జూలై, 26 (ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందుతుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. గ్రంథాలయ నిర్వహణ, ఆవశ్యకతపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తక పఠనం ద్వారా చాల పరిజ్ఞానం నేర్చుకునే అవకాశం ఉందన్నారు. పాఠశాలల్లో గ్రంథాలయ పఠనం కోసం ప్రత్యేక పీరియడ్‌లను కేటాయించి పఠన సామర్థ్యాన్ని పిల్లల్లో పెంపొందిచ్చవచ్చని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి బి. కిషోర్, జిల్లా రిసోర్స్ పర్సన్ గోవర్ధన్, మండల రిసోర్స్ పర్సన్ శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పించాలి

కోరుట్ల రూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో ఉన్న గ్రంథాలయంలోని పుస్తకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని మండల విద్యాధికారి నరేశం ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం పట్టణంలోని బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రదానోపాధ్యాయులతో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించంగా మండల విద్యాధికారి పాల్గొన్ని ప్రారంభించారు. విద్యాబోధనపై పలు సూచనలు సలహాలను ఉపాధ్యాయకులకు అందించారు. ప్రతి పాఠశాలలో టైంటూబుల్‌లో లైబ్రరీ పీరియడ్‌ను కేటాయించాలని సూచించారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణ శాతంపై చర్చించారు. ఒకటవ తరగతిలోని విద్యార్థుల పాఠశాల సమర్థ్యాలపై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, రిసోర్స్ పర్సన్ అందే శివప్రసాద్, గంగుల రణదీర్, అంకం దామెదర్ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

మెట్‌పల్లిటౌన్, జూలై26(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండ ఆలయలలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాట్లు మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ తెలిపారు. వంద రోజుల ప్రణాళికలలో భాగంగా శనివారం పట్టణంలోని చెన్నకేశవ నాథ స్వామి ఆలయం, త్రిశక్తి ఆలయం, కృష్ణ మందిరం, కాశిబాగ్ హన్‌మాన్ ఆలయలలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులను చేపట్టారు. కమిషనర్ పనులను పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయలలో పనులను చేపట్టాలని సూచించారు. ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్లలో తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ సతీమణికి నివాళి

కోరుట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎమ్మెఎస్ఆర్ సతీమణి సుగుణకు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు నివాళిని అర్పించారు. హైదరాబాదులో జరిగిన సంస్కరణ సభలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్ని అమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిని అర్పించారు.

మెట్‌పల్లి క్లబ్ సభ్యులను విచారించిన డీసీవో

మెట్‌పల్లిటౌన్, జూలై26(ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్‌పై క్లబ్ సభ్యుల వారసులు అధికారులకు ఫిర్యాదు చేయగా శనివారం డీసీవో (డిస్ట్రిక్ కోఆపరేటివ్ అధికారి) మనోజ్ కుమార్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు క్లబ్ సభ్యుల వారసులు తెలిపారు. క్లబ్‌కు సంబంధించిన వ్యవహారంపై ఆయన వివరాలు సేకరించారు. క్లబ్ సభ్యుల వారసులు 30 మంది హాజరు కాగా క్లబ్ అధ్యక్షుడు హాజరయ్యారు. క్లబ్‌కు సంబంధించిన విచారణను మంగళవారంకు వాయిదా వేసినట్లు వారసులు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బాడీ మెంబర్స్ పూర్తి ఆడిటింగ్ డాక్యుమెంట్స్‌తో హాజరు కావాలని తెలిపారు. ఇరు వర్గాలు సహకరిస్తే విచారణ చేపట్టి నివేదికలను కలెక్టర్‌కు అందిచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,సభ్యుల వారసులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : తీవ్ర వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ రవీంధర్ పట్టణ ప్రజలకు సూచించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో సిబ్బందితో కలిసి పర్యటించారు. వర్షకాలం దృష్ట్యా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించి ఇంటి యజమానులకు పలు సూచనలను చేశారు. పూర్తిగా శిథిలావస్తులో ఉన్నవారు మరమ్మత్తులు చేసుకోని ఉండాలని లేనియడలా ఇండ్లను కాలి చేసి సురిక్షిత ప్రాంతంలో ఉండాలని సూచించారు. అస్తి నష్టం కాకుండా చూసుకోవాలని సూచించారు. అంటు వ్యాదులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ల అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈని కేటాయించాలి

బుగ్గారం జూలై 26(ఆంధ్రజ్యోతి): బుగ్గారం మండలం కు ప్రత్యేక విద్యుత్ శాఖ ఏఈ నీ కేటాయించాలని తాజా మాజీ జెడ్పీటీసి బాదినేని రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ధర్మపురి మండలంలోని నేరెళ్ల సబ్ స్టేషన్ కి, బుగ్గారం మండలంలోని రెండు సబ్‌స్టేషన్ కలిపి ఒకే విద్యుత్ ఏఈ ఉన్నాడని రెండు మండల కలిపి ఒకే ఏఈ ఉండడం వలన పని భారం పెరిగి విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సకాలంలో స్పందించలేకపోతున్నారని అన్నారు. మండలంలో వ్యవసాయంపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు ఉన్నాయని విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు వ్యవసాయ పనులు కుంటిపడి పోతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. బుగ్గారం మండల రైతుల మరియు ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని బుగ్గారం మండలంకు నూతన ఏఈ పోస్టును ఇప్పించాలని మంత్రిని కోరారు.

దేవస్థానంలో అన్నదానం

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి):: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదానం పెంపు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శేషప్ప కళావేదిక వద్ద ఆలయ వేదపండితులు స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ప్రతి సోమ, బుధ, గురు, శుక్ర వారాల్లో 200 మందికి, ప్రతి మంగళ, శని, ఆది వారాల్లో 300 మంది భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచనలతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు ప్రకారం భక్తుల కోసం అన్నదానం పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్ ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీర్‌పూర్,జులై 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీర్‌పూర్ మండలంలో పర్యటించిన ఆయన చిత్రవేణిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించి, గ్రామానికి చెందిన చిక్రం గంగారాంకు దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా మంజూరైన 50 వేల రూపాయల విలువగల చెక్కును అందించారు. అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీ అయిన ఇందిరానగర్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ క్రిందా మంజూరైన 5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం బీర్‌పూర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2లక్షల 50వేల విలువగల చెక్కులను, ఆడబిడ్డలకు షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 10లక్షల రూపాయల విలువగల చెక్కులతో పాటు మండలంలోని 583 మందికి నూతన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ కాబట్టి రైతుల బాగోగుల కోసం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచంధర్ రావ్, డీఈవో. రాం నాయక్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో భీమేష్, ఎంఈవో నాగభూషణం, నాయకులు నారపాక రమేష్, శీలం రమేష్, నల్ల మహిపాల్ రెడ్డి, ఆడెపు రవి కుమార్, చిక్రం మారుతి, గాజర్ల రాంచంద్రం, హరీష్, సుశీన్, చుంచు నరేంధర్, పర్వతం రమేష్, ఎలగందుల అశోక్, బందెల రాజేశం పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల అర్బన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నర్సింగ్ కళాశాలలో రోటరీ క్లబ్ జగిత్యాల మరియు ఆఫీ ప్రివెంట్ హెల్త్ క్లినిక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సిపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సిపీఆర్ నేర్చుకోవడం వల్ల సమాజానికి ఎంతగానో ఉపయోగం ఉంటుందని, సిపిఆర్ అంటే ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం ఆగిపోయినపుడు ఉపయోగించే కీలకమైన పప్రథమ చికిత్స అని వివరించారు. ఇది వైద్య సహాయం వచ్చే వరకు మెదడు మరియు ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రవాహాన్ని నిర్వహించడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నిమిషానికి 100-120 బీట్‌ల వద్ద చాతీ కుదింపులతో కూడినదనీ అత్యవసరంగా ప్రాథమిక స్థాయిలో చేతులు మాత్రమే ఉపయోగించే అత్యవసర సమయాల్లో సిపిఆర్ చికిత్స చేసి ఒక ప్రాణదాతగా మారవచ్చని అన్నారు. జగిత్యాలలో నర్సింగ్ కళాశాల నిర్మాణానికి తనవంతు కృషి చేశానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ కాళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ, మండాల కృష్ణ, బొడ్ల జగదీష్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ లవకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ఎన్నిక

కొడిమ్యాల, జూలై 26(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ఎన్నిక సమావేశం శనివారం ప్రిన్సిపాల్ కె. వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలిగా మల్యాల సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కట్టెకోల గంగాజల, సురుగు శ్రీలత, షబానా, బండి జయ, నూర్జాహాన్, పులి స్వర్ణలతను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం అభివృద్ధికి విరాళాలు

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండల ఆర్ఎంపీ, పీఎంపీ సంఘ అభివృద్ధి కోసం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాంసుధాకర్‌రావు రూ 10,000 విరాళాలు అందించినట్లు అధ్యక్షులు వేముల నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధి కోసం ముందుకు వచ్చి విరాళాలు అందించిన రాంసుధాకర్‌రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాన్చుడు ధోరణి

-మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాన్చుడు దోరణి అవలంబిస్తోందని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం దేశవ్యాప్తంగా చర్చ జరగడానికి కారణం రాహుల్ గాంధీ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయతలపెట్టిన నిర్ణయాన్ని చట్టాలు చట్టబద్దత కల్పించడమే గవర్నర్ వ్యవస్థ కాని దానికి భిన్నంగా గవర్నర్ వ్యవహరించి ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపాయని, అందులో బిజెపి కూడా ఉందన్నారు. కాని కేంద్రంలోని బిజెపి సర్కారు మాత్రం బీసీ బీసీ బిల్లుకు ఆమోదించడం లేదని విమర్శించారు. రిజర్వేషన్‌ల ప్రకటన ఇప్పటికే ఆలస్యం అవుతున్నందున, గవర్నర్ లీగల్ స్క్రూటినీ ఇప్పటికే చేసినందున గవర్నర్ ఆర్డినెన్స్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిన అవసరం లేనందున రిజర్వేషన్‌లను వెంటనే అమలు చేయాలని గవర్నర్‌కు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేందర్, గాజుల రాజెందర్, కండ్లపెల్లి దుర్గయ్య, శీలం పూల్లారి సత్యనారాయణ సురేందర్, చందా రాధకిషన్, నక్క జీవన్, రఘువీర్, గుండా మధు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా పండుగ

మల్యాల, జూలై 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతారంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జెండా పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. రాబోయో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యదిక స్థానాలు గెలుచుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, కంటె అరున్, కోరె గంగయ్య, సురేశ్, ప్రతాప్, బండి రవి, శేఖర్‌గౌడ్, రాజిరెడ్డి, వీరమల్లుగౌడ్, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, గంగాధర్ పాల్గొన్నారు.

కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

ఇబ్రహీంపట్నం, జూలై26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ రజిత పేర్కొన్నారు. ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ఐదు సీట్లు, ఇంటర్ సిఇసి గ్రూపులో ఏడు సీట్లు,ఎంపీహెచ్డబ్ల్యూ ఫిమేల్ గ్రూప్లో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ తెలియజేశారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

వెల్గటూర్, జులై 26 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వాఖ్యలు సరికాదని జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు ఒక ప్రకటనలో ఖండించారు. ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతలు, హీరోయిన్ల ఫోన్లను సీఎం రేవంత్ రెడ్డి ట్యాప్ చేస్తున్నాడని అనడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు.

బీజేపీ సంబరాలు

ధర్మపురి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నరేంద్రమోద ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం కొనసాగుతూ ఇందిరాగాంధీ రికార్డును బద్దలు కొట్టిన సందర్భంగా ధర్మపురి పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి తిరుమన్‌దాసు సత్యనారాయణ, సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్, పోగుల గుండయ్య, బెజ్జారపు లవణ్, పల్లెర్ల సురేందర్ పాల్గొన్నారు.